సాయి సూర్య
తెలుగు దిన పత్రిక
మంగళవారం 11 ఫిబ్రవరి 2025

## కబడ్డీ క్రీడలో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేసిన - యస్ ఐ వెంకన్న




చండూర్ ఫిబ్రవరి 10 (సూర్య టుడే): నల్లగొండ జిల్లా పోలీస్ శాఖ మిషన్ పరివర్తన - యువ తేజం కార్యక్రమంలో భాగంగా చండూరు మండల కేంద్రంలో ఈనెల 6 నుంచి 8 వరకు చండూరు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండల స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించారు. మొదటి బహుమతి చండూరు టౌన్, ద్వితీయ బహుమతి ఇడికూడ, తృతీయ బహుమతి కస్తాల గ్రామాలకు చెందిన టీములు గెలుపొందారు. విజేతలకు చండూరు యస్ ఐ వెంకన్న బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, కబడ్డీ క్రీడాకారులు పాల్గొన్నారు.

## ప్రజావాణి' అర్జీలు వెంటనే పరిష్కరించాలి



రంగా రెడ్డి, సూర్య టుడే :ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులకు అధిక ప్రాధాన్యతనిస్తూ సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమవేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా తమ సమస్యలు తెలపడానికి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, డీఆర్ఓ సంగీతతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సత్వరమే స్పందించి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహాశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కాశినాద్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపిన మాజీ జెడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి దంపతులు



షాద్ నగర్ సూర్య టుడే న్యూస్ ప్రతినిధి (ఫిబ్రవరి 10) షాద్ నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తాండ్ర కాశీనాథ్ రెడ్డి జన్మదిన సందర్భంగా కేశంపేట మాజీ జెడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి దంపతులు ప్రత్యేకంగా కలుసుకొని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని వారు ఆకాంక్షించారు..

## కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యం

### గొంగళ్ల హరినాథ్ రెడ్డి

### ఎమ్మెల్యే నిధుల నుండి రూ.4 లక్షలతో పనులు ప్రారంభం



కొత్తూరు, సూర్య టుడే (ఫిబ్రవరి 10)కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం గొంగళ్ల హరినాథ్ రెడ్డి. మక్తగూడ గ్రామంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు దయ్యాల శ్రీను ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి. ముఖ్య అతిథులుగా కొత్తూరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొంగళ్ల హరినాథ్ రెడ్డి విచ్చేసి ఎమ్మెల్యే నిధుల ద్వారా రూ.4 లక్షలతో అండర్ డ్రైనేజీ పనులను అనంతరం హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన 14 నెల కాలంలోనే అనేక అభివృద్ధి పనులకు శ్రీకారం చూడుతుంది. అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యపడుతుంది అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ ఓబిసి సెల్ అధ్యక్షులు వడ్డే శేఖర్, మాజీ సర్పంచులు రాందాస్ నాయక్, కాట్న రాజు,

మాజీ ఉపసర్పంచ్ దయానంద్ గుప్తా,దయ్యాల మల్లేష్, బోకుల రాజు,శ్రీరాములు, కే మహేందర్, పి వెంకటేష్ గౌడ్,పి శ్రీనివాస్ గౌడ్,ఏ రాములు గౌడ్,డి నరసింహ,బాలయ్య గౌడ్, పాండు,నరేష్,లక్ష్మణ్, ఖయ్యూం,బాలయ్య, నరసింహ, రాజు, ప్రసాద్,రమేష్, శ్రీను,బుచ్చయ్య, నరసింహ,శ్రీశైలం, గ్రామస్తుల తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ జాబ్ కార్డులు వెంటనే జారీ చేయాలి


**-భూమిలేని నిరుపేదలకు 12 వేలు ఇవ్వాలి**

**-వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు కలకొండ రంగయ్య**



యాచారం సూర్య న్యూస్ ( ఫిబ్రవరి 10)బీ. ఉపాధి హామీ పథకం చట్టం ప్రకారం జాబ్ కార్డులు వెంటనే కేంద్ర ప్రభుత్వం జారీ చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు కలకొండ జంగయ్య డిమాండ్ చేశారు. సోమవారం అనంతరం ఆయన మాట్లాడుతూ.. భూమిలేని నిరుపేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద 12 వేలు మాట్లాడు ఆర్థిక సాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం చేపట్టిన 6 గ్యార టీలు అమలు చేయాలన్నారు. ఇంది రమ్మ ఆత్మీయ భరోసా ఉపాదామి పథకంలో సంవత్సరానికి 20 రోజులు పని చేసిన వారికి ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ కూలీలను పనిని నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. ఉపాధి హామీ కూలీలను కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేనియెడల ప్రభుత్వ కూలీలతో చైతన్యం చేసి పోరాటానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.

## చిరాగ్ పల్లి గ్రామంలో పాఠశాల భవనానికి భూమి పూజ చేసిన ఉజ్వల్ రెడ్డి.



జహీరాబాద్ సూర్య న్యూస్ ఫిబ్రవరి 10 జహీరాబాద్ మండలం చిరాకుపల్లి గ్రామంలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాల శిథిలావస్థకు చేరడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ ఎన్. గిరిధర్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సిద్ధం ఉజ్వల్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవనాన్ని నిర్మిస్తున్నారు. పాఠశాల భవన నిర్మాణానికి సోమవారం భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జహీరాబాద్ మండల మాజీ ఎంపీపీ నారాయణరెడ్డి హాజరయ్యారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు డాక్టర్ సిద్ధం ఉజ్వల్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలతో పాఠశాల భవన నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జహీరాబాద్ అధ్యక్షులు నరసింహారెడ్డి, సి డి సి చైర్మన్ ముబీన్, మాజీ మున్సిపల్ చైర్మన్ మంకాల్ సుభాష్, మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి మరియు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, మాజీ కౌన్సిలర్లు, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ మరియు ఆయా మండలాల అధ్యక్షులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## విజయోత్సవ ర్యాలీని విజయవంతం చేయండి

### ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ర్యాలీలో పాల్గొంటారు

### కేశంపేట్ మండల అధ్యక్షులు గూడ విరేశం



షాద్ నగర్ సూర్య టుడే న్యూస్ ప్రతినిధి (ఫిబ్రవరి 10):
కుల గణన ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ పై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన తీసుకున్న సహాసే తమైన నిర్ణయాన్ని స్వాగతిస్తూ నేడు మంగళవారం కేశంపేట్ మండల కేంద్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ మరియు బిసి కులగనన చేయడం చారిత్రాత్మ కమైన నిర్ణయానికి మద్దతిస్తూ ..వైయస్సార్ చౌరస్తా నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ విజయోత్సవ ర్యాలీలో పాల్గొంటారని అంబేద్కర్ చౌరస్తా దగ్గర ఏర్పాటుచేసిన సమావేశంలో ఎస్సీ వర్గీకరణ బిసి కులగనన ప్రజా పాలన గురించి మాట్లాడుతారని కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కేశంపేట మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గూడ వీరేశం ఓ ప్రకటనలో తెలిపారు.

## ప్రమాదకర స్పీడ్ బ్రేకర్ తొలగించటం అభినందనీయం : కాసాల



చండూర్ ఫిబ్రవరి 10 (సూర్య టుడే): కనగల్ మండలంలోని పర్వతగిరి గ్రామ ప్రధాన రహదారిపై ఆనకట్టను తలపించే ఎత్తైన ప్రమాదకర స్పీడ్ బ్రేకర్ ను తొలగించాలని ఇట్టి స్పీడ్ బ్రేకర్ కారణంగా తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటు న్నాయని రోడ్డు భవనాల శాఖ నల్లగొండ ఈ ఈ శ్రీధర్ రెడ్డి కి చేసిన విజ్ఞప్తి మేరకు ఇక్కడి స్పీడ్ బ్రేకర్ ను తొలగించడం జరిగిందని ఇది అభినందనీయమని భారతీయ జనతా కిసాన్ మోర్చా నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు కాసాల వెంకట్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రహదారులపై స్పీడ్ బ్రేకర్లు మోతాదుకు మించి ఉండరాదని అన్నారు. ఈ సందర్భంగా నల్గొండ ఈఈ శ్రీధర్ రెడ్డి కి చరవాణి ద్వారా కృతజ్ఞతలు తెలియజేసినట్లు ఆయన తెలిపారు.

## బర్డ్ ఫ్లూ వ్యాధిపై జాగ్రత్తలు తీసుకోవాలి.

రంగా రెడ్డి, సూర్య టుడే :ప్రక్క రాష్ట్రంలో ఫౌల్ట్రీలలో బర్డ్ ఫ్లూ వ్యాధి సోకుతున్నందున కోళ్ల ఫారాల యజమానులు గుర్తుతెలియని బర్డ్స్ చనిపోతే వెంటనే సంబంధిత వెటర్నరీ దవఖానాలో సమాచారం అందించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి తెలిపారు.సోమవారం కలెక్టరేట్ లో ప్రజావాణి కార్యక్రమంలో వెటర్నరీ అధికారి బర్డ్ ఫ్ల్యూ వ్యాదిపై ప్రభుత్వం ముందు జాగ్రత్తగా చర్యలు తీసుకోవాలని సూచించినందున కలెక్టర్ జిల్లాలోని కోళ్ళ ఫారాల యజమానులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. వెటర్నరీ సిబ్బంది కోళ్ళ ఫారాలకు వచ్చినప్పుడు సహకరించి వారికి, ఏదేని కోళ్ళ ఎక్కువ మొత్తంలో చనిపోతో వెంటనే సమాచారం అందించాలని అన్నారు. ఎక్కడైన కోళ్ళు వ్యాధి సోకి చనిపోయినట్లైతే వాటిని పాతిపెట్టి, బయో కెమికల్ పౌడర్ చల్లాలని, ఇంకా వేరే కోళ్ళ ఫారాలకు సోకకుండా నివారించాలని తెలిపారు.

## మల్ రెడ్డి రామ్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు

### కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్



యాచారం సూర్య న్యూస్ (ఫిబ్రవరి 10):. తెలంగాణ రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్ తెలిపారు. సోమవారం హైదరాబాదులో ఎల్బీనగర్ చైతన్యపురిలో ఆయన జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయనకు శాలువాతో సన్మానించారు. భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యేగా ఎన్నిక కావాలని ఆశీర్వదించారు.

